భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

8, అక్టోబర్ 2025, బుధవారం | భారత్ సమాచార్

# ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**భారత్ సమాచార్.నెట్, మెదక్:** రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు, గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు.

స్ట్రాంగ్ రూముల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, విద్యుత్ లైటింగ్ వంటి అన్ని సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఎటువంటి లోపాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాల కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని కథనాలు

వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం

© 2025 Bharath Samachar